క్లుప్తంగా

మృతుల కుటుంబాలకు 'ఓజో' చేయూత



మృతుల కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన ధైద నరేష్, మాతంగి నర్సింహారావులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు మృతుల కుటుంబాలకు క్వింటా చొప్పున బియ్యాన్ని ఓజో ఫౌండేషన్ సభ్యుల ద్వారా శనివారం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, మండల ఇన్‌చార్జ్ మన్నెం వేణు, వల్లపుదాసు జోష్, కానుగు అనీల్, కాకునూరి శివారెడ్డి, అనీల్‌గౌడ్, పిల్లుట్ల సునీల్, సైదులు, వీరమల్ల వెంకటేష్, సాయి, మధు, అంజి, మహేందర్‌రెడ్డి, నరేష్, స్థానికులు ఉన్నారు.

విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి విశ్వబ్రాహ్మణులు సహకరించాలని ఆ సత్రం కమిటీ అధ్యక్షుడు ఉద్దోజు సూర్యనారాయణచారి కోరారు. శనివారం స్థానిక సత్రంలో విజయవాడకు చెందిన ముక్తేశ్వరరావు రామతులశమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకటశేషగిరిరావు, వెంకటసుబ్రహ్మణ్యాచారిలు సత్రం అభివృద్ధికి రూ.30,116లు సత్రం కమిటీ అధ్యక్షుడు సూర్యనారాయణచారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దాతలను ఘనంగా సత్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సత్రం కమిటీ ప్రధాన కార్యదర్శి నెమ్మోజు వీరాచారి, బ్రహ్మయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం



రక్తదానం చేస్తున్న తిరుపతి

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన డీఎస్‌ఆర్ ట్రస్ట్ సభ్యుడు పొదిల తిరుపతి శనివారం 13వ సారి రక్తదానం చేశారు. ఖమ్మంలోని ఒక హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మునగాల మండలానికి చెందిన మహిళకు ఓ నెగిటీవ్ రక్తం అత్యవసరమని డీఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ బాబూరావుకు సమాచారమిచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యుడు తిరుపతిని పంపి రక్తదానం చేయించారు. దీంతో వారిని పలువురు అభినందించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు



అభివాదం చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని కరక్కాయలగూడెంలో కనకదుర్గమ్మ జాతర సందర్భంగా శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల లైటింగ్ ప్రభను డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ సర్పంచ్ దొంగరి సత్యనారాయణ, వీరబాబు, వీరయ్య, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రామయ్యకు సత్కారం



రామయ్యను సత్కరిస్తున్న కబడ్డీ క్రీడాకారులు

కోదాడఅర్బన్: ఆర్మీ అధికారిగా రామయ్య సేవలు ప్రశంసనీయమని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామ నర్సింహారావు అన్నారు. ఆర్మీ అధికారిగా రామయ్య ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా శనివారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉన్న కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆయనను కబడ్డీ క్రీడాకారులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరఫున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ చిలుకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రామయ్య కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచి కోదాడకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో క్రీడాకారులు సైదులు, ప్రేమ్‌చంద్, రాము, వినయ్, వేణు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ముగిసిన కనకదుర్గమ్మ జాతర



ఆలయం వద్ద నుంచి ప్రభబండ్లను ప్రదర్శనగా ఇళ్లకు తీసుకెళ్తున్న రైతులు



ఎడ్ల పందేల్లో బండ లాగుతున్న గిత్తలు

- రెండో రోజు పోటాపోటీగా కోలాట ప్రదర్శనలు
- ఊరేగింపుగా ఇళ్లకు చేరుకున్న ప్రభబండ్లు
- కొనసాగుతున్న ఎద్దుల పందేలు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో రెండు రోజులుగా అత్యంత వైభవంగా జరిగిన కనకదుర్గదేవి జాతర (బండ్ల పండుగ) శనివారం ముగిసింది. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి అక్కడే ఉంచిన ప్రభబండ్లను శనివారం పార్టీల వారిగా కోలాట ప్రదర్శనలతో ఊరేగింపుగా తమ తమ గృహాలకు తీసుకెళ్లారు. కాగా జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద ప్రజలు కిక్కిరిసిపోయారు.

సాంప్రదాయ కళలకు నిదర్శనం

సాంప్రదాయ కళలకు జాతరలు నిదర్శనమని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అన్నారు. జాతర సందర్భంగా శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. అలాగే కాంగ్రెస్, సీపీఐ పార్టీల వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పోటాపోటీగా కోలాటాలు

రెండో రోజు శనివారం వివిధ పార్టీల ఆధ్వర్యంలో కోలాట పోటీలు పోటాపోటీగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, ఎంపీటీసీలు వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదాబాబులు ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఎండ్ల పందేలు ముమ్మరంగా జరిగాయి. జాతరకు బేతవోలుతో పాటు కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు, జగ్గయ్యపేట, ఖమ్మం జిల్లా నుంచి కూడా ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో బేతవోలు వీధులు జనంతో నిండిపోయాయి.



కాంగ్రెస్ ప్రభ వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి



చిన్నారుల కోలాట ప్రదర్శన

మేళ్లచెరువు జాతరకు కేటీఆర్‌కు ఆహ్వానం



మంత్రి కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, తదితరులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 18 నుంచి నిర్వహించబోయే శ్రీస్వయంభూ శంభులింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన అనుచరులతో కలిసి శనివారం హైదరాబాద్‌లో కలిసి కోరారు. ఈమేరకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కాగా ఉత్సవాలకు తప్పక హాజరవుతానని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేళ్లచెరువు సర్పంచ్ శంకర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్‌ఖాన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బసవయ్య, బాల వెంకట్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వర్రా వెంకట్‌రెడ్డి, సైదులు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల పందేల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని మేళ్లచెరువులో మహా శివరాత్రిని పురస్కరించుకుని ఈ నెల 18 నుంచి 23 వరకు నిర్వహించే జాతీయ స్థాయి ఎడ్ల పందేల వాల్ పోస్టర్‌ను మంత్రి జగదీశ్‌రెడ్డి.. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలసి శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. అత్యంత ప్రాశస్త్యం కలిగిన మేళ్లచెరువు శివాలయం వద్ద శివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు ఎడ్ల పందేలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.శంకర్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, నాయకులు వర్రా వెంకట్‌రెడ్డి, బుస్సా శ్రీనివాసరావు, బసవయ్య, బాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 538 కేసులు పరిష్కారం



కేసులు విచారిస్తున్న జడ్జి శ్యాంసుందర్, న్యాయవాదులు, పోలీసులు

కోదాడఅర్బన్ : సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని, లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ అన్నారు. శనివారం కోదాడ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోదాడ కోర్టు హాల్‌లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి శ్యాంసుందర్ మాట్లాడారు. లోక్ అదాలత్‌తో కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లో మొత్తం 538 కేసులను పరిష్కరించారు. రాజీ ద్వారా 50 కేసులు పరిష్కారమయ్యాయి. 8 బ్యాంక్ కేసులలో రూ.1,47,045లు రికవరీ చేసినట్లు, 76 డిపాజిట్ కేసులలో రూ.11,05,800లు, 404 పిట్టి కేసులలో రూ.21,22,360లు మొత్తం రూ.33,75,205లు వచ్చినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగార్జున, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏజీపీ ఎంవీఎస్ శాస్త్రి, లోక్ అదాలత్ సభ్యులు యశ్వంత్, సీతారామరాజు, డీ ఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, సీఐలు, ఎస్ఐలు, కక్షిదారులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి పనిచేయాలి



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జడ్జి శ్యాంసుందర్

కోదాడఅర్బన్ : న్యాయవాదుల సంక్షేమం, శ్రేయస్సు కోసం న్యాయవాద సంఘాలు పనిచేయాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ అన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం కోదాడ కోర్టు హాల్‌లో పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగార్జున, వెంకటేశ్వర్లు, ఏజీపీ ఎంవీఎస్ శాస్త్రి, న్యాయవాదులు నర్సింహారావు, రహీం, వెంకటేశ్వరరావు, శ్రీధర్, కె.వెంకటేశ్వరరావు, వెంకటచలం, బాలయ్య, మల్లికార్జునరావు, నవీన్ పాల్గొన్నారు.

ప్రజలకు గోసగా బీఆర్ఎస్ పాలన

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాగ్యారెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాగ్యారెడ్డి

కోదాడఅర్బన్ : బీఆర్ఎస్ పాలన ప్రజలకు గోసగా మారిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి అన్నారు. శనివారం కోదాడలోని 23వ వార్డులో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఓరుగంటి పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస- బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుటుంబ పాలన చేస్తున్న కేసీఆర్‌కు ప్రజలు సరైన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణలో బీజేపీని గెలిపిస్తే నరేంద్ర మోదీ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షుడు చిత్తలూరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నకిరికంటి జగన్ మోహన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతులూరి హనుమంతరావు, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ కొండ్లే రవికుమార్, కోదాడ అసెంబ్లీ మీడియా కన్వీనర్ రౌతు కల్యాణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, శంకర్‌రావు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది పాదయాత్రను విజయవంతం చేయాలి

కోదాడరూరల్ : జనగామ జిల్లా పాలకుర్తి నుంచి ఆదివారం ప్రారంభం కానున్న పంచాయతీ సిబ్బంది పాదయాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రాధాకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని గుడిబండలో పాదయాత్ర పోస్టర్‌ను కార్మికులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్‌లతో అనేక పనులు చేయించుకుంటున్నారని, దీంతో వారి ఆత్మగౌరం దెబ్బతింటుందని అన్నారు. వారిని బిల్ కలెక్టర్‌లుగా, కంప్యూటర్ ఆపరేటర్‌లుగా నియమించాలని కోరారు. కార్యక్రమంలో జాఫర్, బాబు, పాపయ్య, చుక్కయ్య, ఆంజనేయులు, కోటయ్య, సైదులు ఉన్నారు.

ఘనంగా వృత్తి నైపుణ్య దినోత్సవం



హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ వేషధారణలో విద్యార్థులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎస్ఆర్ఎం బ్రైట్ బీస్ స్కూల్‌లో శనివారం వృత్తి నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వృత్తుల వేషధారణలో అలరించారు. విద్యార్థులు వైద్యశాల, పోలీస్, ఫైర్ స్టేషన్, కూరగాయల మార్కెట్‌లను సందర్శించగా, ఉపాధ్యాయులు ఆయా కార్యాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ హరిప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి



సంగీతం ఆలపిస్తున్న గాయని మణి పద్మ

కోదాడఅర్బన్ : పట్టణంలోని బ్రాహ్మణ భవనంలో నల్లగొండకు చెందిన శ్రీనాథ బ్రహ్మ సంగీత కళాశాల వారిచే శనివారం సాయంత్రం సంగీత కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులు పద్మ, ఇందిరా, శ్రీనివాస్, హారిక, టి.ఆంజనేయులు, జీవన్ కుమారు తమ కచేరీతో సభికులను మంత్రముగ్ధులు చేశారు. ఈ కచేరీలో రామదాసు, అన్నమయ్య, త్యాగరాజ కీర్తనలతో పాటు శాస్త్రీయ సంగీతాన్ని ఆలపించి అలరించారు. డాక్టర్ పురుషోత్తమాచార్య వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కచేరీలో పట్టణ బ్రాహ్మణులు తదితరులున్నారు.

రాములు మృతి తీరని లోటు

మునగాల : సీపీఎం నాయకుడు మామిడి రాములు మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. జాతీయ రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రాములు మృతి చెందారు. శనివారం మండలంలోని కొక్కిరేణిలో నిర్వహించిన ఆయన సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో మండల కార్యదర్శి చందా చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మిట్టగణుపుల ముత్యాలు, కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడు వీర్ల రమేష్, మాజీ సర్పంచ్‌లు రావులపెంట వెంకన్న, ప్రభాకర్, ఉప సర్పంచ్ బ్రహ్మం పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి తరలిరావాలి

మఠంపల్లి : సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఈనెల 15న జరగనున్న భోగ్ బండారులో గిరిజనులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు భూక్యా పాండునాయక్ కోరారు. శనివారం ఆయన స్థానికంగా నిర్వహించిన అఖిల పక్ష గిరిజన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు బానోతు వెంకటరామ్‌నాయక్, సాదాసోత్ భిక్షంనాయక్, మాలోతు భిక్షంనాయక్, బానోతు రంగానాయక్, భూక్యా శివాజీరాథోడ్, గోవిందునాయక్, నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్‌కు నివాళి



పండిట్ దీన్‌దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కోదాడఅర్బన్: కోదాడ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ వర్ధంతి (బలిదాన్ దివాస్)ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోదాడ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, పిచ్చయ్య, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మహేశ్వరి, నాగేంద్రచారి, రమణ పాల్గొన్నారు.

రేపటి నుంచి 'కంటి వెలుగు'

హుజూర్‌నగర్ : పట్టణంలోని గోవిందపురంలో సోమవారం నుంచి కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు కౌన్సిలర్ చిలక బత్తిని సౌజన్య తెలిపారు. కంటి వెలుగును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ, సావిత్రి, శ్రీదేవి, శాంతమ్మ పాల్గొన్నారు.

తాగునీటి బోరు ఏర్పాటు

మఠంపల్లి : మండలంలోని పెదవీడు గ్రామంలో గల శ్మశాన వాటికలో ఎంపీపీ ముడావత్ పార్వతీ నిధులతో చేపట్టిన తాగు నీటి బోరు ఏర్పాటు పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండానాయక్, ఎంపీటీసీ వెంకటరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ కుతుబ్, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, వీరస్వామి, నబీ, మహమ్మద్, సీతారాంరెడ్డి, మట్టయ్య, నాగరాజు తదితరులున్నారు.

అన్నెం చంద్రమ్మకు పరామర్శ



అన్నెం చంద్రమ్మను పరామర్శిస్తున్న పద్మావతిరెడ్డి, శశిధర్‌రెడ్డి

కోదాడరూరల్ : మండల పరిధిలోని రామలక్ష్మీపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నెం పాపిరెడ్డి తల్లి చంద్రమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకుంటున్నారు. శనివారం ఆమెను మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డిలు పరామర్శించారు. ఆమె ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తూమాటి వరప్రసాద్‌రెడ్డి, నర్సిరెడ్డి, నాగేంద్రబాబు, పలు పార్టీల నాయకులు ఉన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

కోదాడరూరల్ : బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని ఆ పార్టీ నియోజకర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బీక్యాతండాలో ఇటీవల ఎంపీటీసీ రాజు మృతి చెందారు. శనివారం ఆయన చిత్రపటానికి శశిధర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పిడమర్తి రమేష్‌బాబు, బొలిశెట్టి నాగేంద్రబాబు, నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అర్జున్‌రావు తదితరులు ఉన్నారు.

సోమయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి



కీలుకాని సోమయ్య స్మారకస్థూపానికి పూలమాల వేస్తున్న నాగార్జున్‌రెడ్డి

మోతె : సీపీఎం సీనియర్ నాయకుడు కీలుకాని సోమయ్య ఆశయ సాధనకు కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లాల్‌తండా పరిధిలోని కీలుకానినగర్‌లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమయ్య 10వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు నాగార్జున్‌రెడ్డి సోమయ్య స్మారకస్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య మతపిచ్చి లేపి ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న బీజేపీని రానున్న ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం కీలుకాని సోమయ్య జ్ఞాపకార్థం పాఠశాల పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, కీలుకాని సోమయ్య కుమారులు సీపీఎం మేడ్చెల్ జిల్లా కమిటీ సభ్యుడు కీలుకాని లక్ష్మణ్, మండల నాయకులు గోపాల్‌రెడ్డి, కాంపాటి శ్రీను, నర్సింహారావు, నాగమల్లయ్య, గంట ఏసు, బూడిద లింగయ్య, లాల్‌తండా ఎంపీటీసీ భాస్కర్, కీలుకాని వెంకన్న, సోమయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డి మృతి బాధాకరం



నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు యలక నారాయణరెడ్డి (90) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. శనివారం నారాయణరెడ్డి చిత్రపటానికి రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి బాధాకరమని అన్నారు. రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్ అహ్మద్, నాయకులు దున్నా అంజయ్య, రామిరెడ్డి, ప్రభాకర్‌రావు, శ్రీనివాసరెడ్డి, పిడమర్తి వెంకటేశ్వర్లు, యలక వెంకటరెడ్డి, వీరారెడ్డి, మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం ఖాసీం

మునగాల(కోదాడ): ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 13న హైదరాబాద్- విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం ఖాసీం కోరారు. శనివారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే 100రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి 9ఏళ్లు గడచినప్పటికీ బిల్లు పెట్టకుండా మోసం చేస్తుందన్నారు. సమావేశంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్, మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య మాదిగ, మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చింత సతీష్, ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్ ఎలమర్తి రాము, మహబూబాబాద్ ఎంఎస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండీ రజియా, వీహెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ది భిక్షపతి గౌడ్, మండల అధ్యక్షుడు ముత్తినేని సురేందర్‌వర్మ, శ్రీకాంత్, నాయకులు గుర్వయ్య, రవి, నాగి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మునగాల : జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్ ఎలమర్తి రాము కోరారు. శనివారం మండల కేంద్రంలో పోస్టర్‌ను ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎంఎస్‌పీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఎండీ.రజియా, స్థానిక నాయకులు కొత్తపల్లి అంజయ్య, ఎల్.శ్రీనుమాదిగ, వీహెచ్‌పీఎస్ విభాగం మండల అధ్యక్షుడు సురేందర్, శ్రీకాంత్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రహదారి దిగ్బంధాన్ని జయప్రదం చేయాలి

చిలుకూరు : జాతీయ రహదారి దిగ్బంధానికి మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. శనివారం చిలుకూరులో రహదారి దిగ్బంధానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎంఎస్‌పీ జిల్లా నాయకులు వడ్డేపల్లి కోటేష్, మండల ఇన్‌చార్జ్ మల్లెపంగు సూరిబాబు, నాయకులు సిద్దెల శ్రీను, ముత్యాలు, కోటయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

16న శివలింగాల ప్రతిష్ఠాపన



సోమప్ప ఆలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ నవీన్‌కుమార్, చైర్మన్ శ్రీనివాస్‌రావు

నేరేడుచర్ల : మండలంలోని బురుగులతండాలో గల సోమప్ప దేవాలయ ప్రాంగణంలో ఈనెల 16వ తేదీన కాశీ నుంచి తీసుకొచ్చిన ఆరు శివలింగాలను ప్రతిష్ఠించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు శనివారం తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఇరువంటి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాల మధ్య విగ్రహాల సంప్రోక్షణ, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

మండలంలోని సోమప్ప ఆలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి 21 వరకు జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. వారివెంట నాయకులు అనంత్ శ్రీను, పెండెం సైదులు, వస్కుల సుదర్శన్, సైదానాయక్ తదితరులున్నారు.

'మిట్స్'లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు అధ్యాపకులు మాట్లాడారు. విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకుని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మధిర గౌతమ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.